క్లుప్తంగా

'ఆపద్బాంధవ' సేవలు అద్భుతం



మాజీ ఎమ్మెల్యే విశ్వను సత్కరిస్తున్న ఆపద్బాంధవ ట్రస్టు సభ్యులు

ఉరవకొండ: ఆపద్బాంధవ ట్రస్టు సేవలు ప్రశంసనీయమని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, యువనేత ప్రణయ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం అనంతపురంలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో ఆపద్బాంధవ ట్రస్టు కార్యాలయానికి స్థలం కేటాయించాలని విశ్వకు విన్నవించారు. స్పందించిన ఆయన షిర్డీసాయినగర్‌లోని 3 సెంట్ల స్థలాన్ని కేటాయించాలని సర్పంచ్ లలితమ్మకు సూచించారు. విశ్వేశ్వరరెడ్డి, ప్రణయ్‌రెడ్డిని సన్మానించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: ఆమిద్యాలకు రికార్డు స్థాయిలో రూ.1.9 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు కావడంతో గ్రామస్తులు సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, పెన్నహోబిళం ఆలయ మాజీ చైర్మన్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటేష్ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం



ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకురాళ్లు

బెళుగుప్ప: మండల కేంద్రంలో మండల మహిళా విభాగం ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ విజయం కోసం ఇంటింటా ప్రచారం చేశారు. ఇంటింటా సంక్షేమ పథకాల బ్రోచర్లను అందించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నిర్మలమ్మ, ఉరవకొండ జెడ్పీటీసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, బెళుగుప్ప జెడ్పీటీసీ కుమ్మతి మమత, వైస్ ఎంపీపీ పుష్పావతి, శ్రీరంగాపురం, బెళుగుప్ప ఎంపీటీసీలు వరలక్ష్మి, శకుంతలాబాయి, బెళుగుప్ప సర్పంచ్ సాలిబాయి, రవితేజ మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు ఉమారాణి, మహిళా సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు వెంకటమ్మ, సరస్వతి, మండల కమిటీ సభ్యులు రమాదేవి,యశోదమ్మ, ప్రవీణ పాల్గొన్నారు.

కౌన్సిలర్‌కు పరామర్శ

రాయదుర్గంటౌన్: వెన్నుముక సమస్యతో బాధపడుతూ బెంగళూరులో శస్త్ర చికిత్స చేయించుకున్న 6వ వార్డు తట్టే మంజునాథను వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు. వైఎస్సార్ సీపీ యువనేత మెట్టు విశ్వనాథరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాష, పట్టణ కన్వీనర్లు అరవా శివప్ప, శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు వన్నూరుస్వామి, షబ్బీర్, ఫక్రుద్దీన్, దేవరాజు, నాయకులు తిమ్మరాజు, మల్లికార్జున, కొలిమి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపవాస దీక్షలు ప్రారంభం



మక్కామసీదులో ఇఫ్తార్‌లో పాల్గొన్న ముస్లింలు

రాయదుర్గంటౌన్: ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం మంగళవారం నుంచి భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. తొలిరోజు మంగళవారం మసీదులు కిక్కిరిశాయి. ఐదు పూటలా నమాజ్, సాయంత్రం ఇఫ్తార్ కార్యక్రమాలతో మసీదుల్లో ఆధ్యాత్మిక సంతరించుకుంది.

యాజమాన్యంతోనే దిగుబడి

శెట్టూరు: రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి సాధించొచ్చని రాష్ట్ర సేంద్రియ వ్యవసాయ పర్యవేక్షణ అధికారి రవి, ఏడీఏ యల్లప్ప అన్నారు. మంగళవారం తిప్పనపల్లిలో జీఏపీ పొలంబడి నిర్వహించారు. తిప్పనపల్లిలో నందీశ్వర ఎఫ్‌పీఓ సభ్యులు వేరుశనగ పంటను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి సంధ్యారాణి, ఏఈఓ అంజినేయులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

కణేకల్లు: రాబోవు ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి, మరోమారు సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి కోరారు. సొల్లాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, సోమలింగారెడ్డి, గోపాల్‌రెడ్డితో కలిసి మెట్టు విశ్వ మంగళవారం ఇంటింటా ప్రచారం చేశా రు. కార్యక్రమంలో జెడ్పీ సభ్యురాలు డి.పద్మా వతి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శివరామిరెడ్డి, క్రిష్టారెడ్డి, యోగానందరెడ్డి, కె.నాగిరెడ్డి, దేవేంద్రరెడ్డి, గురునాథరెడ్డి, బోయ రాము, ఓబుళరాజు, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, మార్కెట్‌యార్డు మాజీ చైర్ పర్సన్ ఉషారాణి, మాజీ ఎంపీటీసీ రమణరెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం



కూడేరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



బెళుగుప్పలో వైఎస్సార్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న నాయకులు



వజ్రకరూరు మండలం చాబాలలో...



విడపనకల్లులో పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుతున్న నాయకులు



డీహీరేహాళ్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం/విడపనకల్లు/కణేకల్లు/ రాయదుర్గం(డి హీరేహాళ్)/కూడేరు/ శెట్టూరు/ కుందుర్పి/బ్రహ్మసముద్రం / బొమ్మనహాళ్/ వజ్రకరూరు/కంబదూరు/ గుమ్మఘట్ట: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని నాయకులు అన్నారు. మండల కేంద్రంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, కురుబ సంఘం తాలూకా అధ్యక్షుడు దొణ స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, కోఆప్షన్ అప్జల్, జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, నా యకు లు గోళ్ల సూరి, షేక్షావలి, రామచంద్ర, జోసెఫ్ కిశోర్, మురళి, రాజు, నారాయణరెడ్డి, రాము, షేక్షావలి, రామిరెడ్డి, మల్లి, కిరీటి, తిమ్మరాజు, పాల్గొన్నారు. విడపనకల్లులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బసన్న అధ్యక్షతన మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ కరణం పుష్పావతి,జెడ్పీటీసీ హనుమంతు జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, నాయకులు భీంరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా నాయకులు సుంకన్న, రామురెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. కణేకల్లులో మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కన్న, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణీ, మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, యర్రగుంట సర్పంచు వన్నూరమ్మ, మాజీ సర్పంచు పాటిల్ చెన్నకేశవరెడ్డి, డాక్టర్ సోమన్న, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, ఎంపీటీసీ వన్నూరుషా, కోఆప్షన్ సభ్యులు చిన్న సర్మస్, సర్పంచులు ఫణీంద్ర, భాస్కర్‌రెడ్డి, పూజారి రామాంజనేయులు, ఆదిసద్గురు చంద్రశేఖర్ రెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, క్రిష్టారెడ్డి పాల్గొన్నారు. రాయదుర్గం(డి హీరేహాళ్): డీ హీరేహాళ్‌లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా మాట్లాడారు. సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కూడేరులో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం నిర్వహించారు. సర్పంచులు రంగారెడ్డి, ఓబులేసు, ఆ పార్టీ మండ కన్వీనర్ రామచంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, మండల కో ఆప్షన్ సభ్యుడు సర్దార్, నాయకులు తుప్పటి హరీష్, క్రిష్టప్ప, గంగాధర్, తిమ్మారెడ్డి, శంకర్ రెడ్డి, ఓబుళప్ప, రామాంజనేయులు, శంకర్ నాయక్, సత్యనారాయణ, రాజన్న గౌడ్ పాల్గొన్నారు. శెట్టూరు: మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ మండల కన్వీనర్ సోమనాథరెడ్డి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, మాజీ సర్పంచ్ బొమ్మణ్ణ రమేష్, ఉప సర్పంచ్ పోస్టు రామకృష్ణ, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, శ్యామ్, వీర భద్రప్ప, వీరాంజనేయులు, రామాంజనేయులు, రాజశేఖర్ రెడ్డి, లింగప్ప, సర్పంచ్ వెంకటేశులు, ఎంపీటీసీ నరసింహులు, నాయకులు వీరదాసు, బాబురావు, గౌరయ్య, ఆనందప్ప, కాశీమ్, నాగరాజు పాల్గొన్నారు. కుందుర్పి: మండల కేంద్రంలో నిర్వహించిన కార్య క్రమంలో ఎంపీపీ నాగరాజు, మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రీ , మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ రాము, సర్పంచ్‌లు అతావుల్లా,మారుతేశ్వరి , జగన్ , ఎంపీటీసీలు గంగమ్మ, ఈరన్న, నాయకులు మంజునాథ, రేవన్న, రమేష్, నారాయణ స్వామి, రంగనాథ్, పాల్గొన్నారు. బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ చంద్రశేకర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, సర్పంచ్ పూజా , ఎంపీటీసీ నాగలక్ష్మీ , నాయకులు గంగాధరప్ప , చెలిమేపల్లి ఆంజనేయులు, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి , పోలేపల్లి లోకేష్, తిమ్మారెడ్డి, దేవపుత్ర, రెడ్డెప్ప, కొల్లప్ప, ఏసేప్ పాల్గొన్నారు. బొమ్మనహాళ్: మండల కేంద్రంలో మండల కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడు కల్లో నాయకులు ఈశ్వరరెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమా ర్, పయ్యావుల సత్యన్న, ప్రసాద్‌రెడ్డి, పరమేశ్వర, కోటీశ్వరరెడ్డి, లాలుసాబ్, ఫొటో బసవరాజు, జ యరామ్ రెడ్డి, ఆంజనేయులు, వెంకటేశులు, మోహన్‌రెడ్డి, వన్నూరుస్వామి, కృష్ణ, తిప్పేస్వామి, దేవన్న, జగదీశ్వరరెడ్డి, జీఎం నాయుడు, బుజ్జి పాల్గొన్నారు. వజ్రకరూరు: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, చాబాల సర్పంచు మల్లెల జగదీష్ తదితరుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. వజ్రకరూరు పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణప్ప, గ్రామ సచివాలయ కన్వీనర్ రామచంద్ర, మాజీ సర్పంచు వైద్యనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చక్రిస్వామి, మారెన్న, పుల్లయ్య, చంద్రా, సూరి, ఓబుళప్ప పాల్గొన్నారు. కంబదూరు: వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, నాయకుడు దొణస్వామి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. నాయకులు వెంకటప్ప, మల్లేష్, వెంకటేశులు, గోపి, కిరణ్, ఆలీ, బేల్దారి హనుమం తరాయుడు, రామస్వామి,రాజు,కొడతల ప్రసాద్, బాబు, చెన్నకేశవులు, దాదు, హరీష్, రమేష్, కేశవులు,రమేష్, శ్రీరా మరెడ్డి, మారుతి, పాతలింగ, మార్కు, వడ్డే ప్రసాద్, గోవింద్ పాల్గొన్నారు.



బ్రహ్మసముద్రంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కణేకల్లులో పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు



గుమ్మఘట్టలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



బొమ్మనహాళ్‌లో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు



కళ్యాణదుర్గంలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



కుందుర్పిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం



శెట్టూరులో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

వైఎస్సార్‌సీపీ మరో ప్రభంజనానికి 'సిద్ధం'

రాయదుర్గంటౌన్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరో ప్రభంజనానికి 'సిద్ధం' అయినట్లు వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప పేర్కొన్నారు. మంగళవారం రాయదుర్గంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆవిర్భావం నిర్వహించారు. అనంతరం లక్ష్మీబజార్‌లోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్లు అరవా శివప్ప, శ్రీనివాసరెడ్డి(కౌన్సిలర్), మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, జెడ్పీటీసీ మల్లికార్జున, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, కోఆప్షన్ సభ్యుడు దిలావర్ బాష, వార్డు కౌన్సిలర్లు గౌని లావణ్య, శారదాదేవి, పొరాళ్ల గోవిందరాజులు, బండి అజయ్, ఫక్రుద్దీన్, దేవరాజు, డిష్ గోవిందు, షబ్బీర్, వన్నూరుస్వామి, పైతోట సంజీవప్ప, చన్నవీర, వార్డు ఇన్‌చార్జులు గోల్డ్ ఇస్మాయిల్, దివాకర్, బషీర్ అహ్మద్, రామాంజనేయులు, గంగాధర్, తిమ్మరాజు, కృష్ణమూర్తి, సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు వసంతరాజులు, రఘురాం, నాయకులు చమ్మా అన్వర్, సోమశేఖర్, బషీర్, కొలిమి ఆనంద్ పాల్గొన్నారు.



పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

విడపనకల్లు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంని చేయాలని వడ్డెర్ల సంఘం నాయకులు మంగళవారం హావళిగి గ్రామంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్, వడ్డెర్ల సంఘం సెక్రటరీ భీమేష్, రామన్న, హంపయ్య, హరి, ఎర్రిస్వామి, హంసాపల్లి, ఎర్రిస్వామి, మడకశిర నాయకులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

శెట్టూరు: మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఏఎఫ్ ఎకాలజీ కోఆర్డినేటర్లు రుద్రన్న, శివశంకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. ముందుగా ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయంల నుంచి ర్యాలీ చేశారు. బస్టాండ్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ -2 వాణిదేవి, పీహెచ్ఎన్ సరోజమ్మ, ఏఎఫ్ ఎకాలజీ సిబ్బంది వెంకటేశులు, రమేష్, శివమ్మ, హనుమక్క, మహిళలు పాల్గొన్నారు.

పౌష్టికాహార పక్షోత్సవాలు

కుందుర్పి : అపిలేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు మంగళవారం నిర్వహించారు. కంబదూరు సెక్టార్ సీడీపీఓ వనజాఅక్కమ్మ గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందజేయాలన్నారు. పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. సూపర్‌వైజర్ సు శీలమ్మ, అంగన్‌వాడీలు జ్యోతి, సర్వమంగళ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గ్రామ స్వరాజ్యం

బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీతోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమైందని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న తెలిపారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెళుగుప్ప, ఆవులెన్న సహకార సంఘాల అధ్యక్షుడు శివలింగప్ప, శ్రీనివాసులు, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీనివాస్, గంగవరం ఎంపీటీసీ ప్రసాద్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కరుణాకర్, గ్రామ కన్వీనర్లు పూల ప్రసాద్, తిప్పేస్వామినాయక్, గురుమూర్తిరెడ్డి, నాయకులు గాంగ్యానాయక్, అంగడి ఎర్రిస్వామి, బాబునాయక్, శ్రీనివాసనాయక్, నరసింహారెడ్డి, లేపాక్షి, మారుతి పాల్గొన్నారు. గుమ్మఘట్ట: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. కన్వీనర్ గౌనిలక్ష్మీ కాంతారెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, సర్పంచులు ఉమేష్‌రెడ్డి, రాజేష్, ఎంపీటీసీ గోవిందు,నాయకులు ప్రతాప్‌రెడ్డి, పూసల రుద్రప్ప,బేలోడు రామాంజినేయులు,రాజు, బీసీ సెల్ శివ, చిత్రశేఖరప్ప, సిద్దప్ప, రవి, ఎర్రిస్వామి, ఈశ్వ రరెడ్డి, రాఘవేంద్రరెడ్డి, హంపన్న, అంజి,ఖాసీం, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

బాలికల భవిష్యత్తు అంధకారం చేయొద్దు

కూడేరు: ఆడపిల్లలను భారంగా భావిస్తూ చిరుప్రాయంలోనే పెళ్లిళ్లు చేసి వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టొద్దంటూ తల్లిదండ్రులకు ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి సూచించారు. బాల్య వివాహాలు, బాలికలపై లైంగిక దాడులను అరికట్టేలా మంగళవారం కూడేరులోని కేజీబీవీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నా... ఏదో ఒక చోట చిరుప్రాయంలోనే బాలికలకు పెళ్లిళ్లు చేస్తుండడం బాధాకరమన్నారు. మగపిల్లలతో సమానంగా బాలికలను చదివించి బంగారు భవిష్యత్‌ను అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. బాల్య వివాహాలు జరుగుతుంటే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారమివ్వాలని కోరారు. అనంతరం బాల్య వివాహాలను అరికడతామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీసీపీఓ మంజునాథ్, కౌన్సిలర్ సంధ్య, జీఎంఎస్‌కే పుష్పా, కేజీబీఓ ఎస్‌ఓ ఉమాదేవి, టీచర్లు, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



కంబదూరులో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎంపీ రంగయ్య

కంబదూరు: టీడీపీ నాయకుల ప్రలోభాలకు గురై ఆపార్టీలోకి చేరిన కార్యకర్తలు తిరిగి వైఎస్సార్‌సీపీలో సోమవారం రాత్రి చేరారు. మండల కేంద్రానికి చెందిన బెస్త మల్లప్ప, కట్టా అనిల్, బెస్త సన్న మల్లప్పను టీడీపీ నాయకుల ప్రలోభాలకు గురై టీడీపీలో చేరారు. తిరిగి ఎంపీ తలారి రంగయ్య సమక్షంలో తిరిగి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో బెస్త హనుమంతరాయుడు, బెస్త నారాయణ, రాజన్న, హనుమంత్, బెస్త గంగాధర్,బెస్త వెంకటేశులు, బెస్త మణికంఠ, బెస్త రమేష్, బెస్త శీన, బెస్త మల్లికార్జున, బెస్త మంజు, బెస్త మల్లప్ప మరికొందరు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, నాయకులు మల్లూరి వెంకటేశులు, వెంకటప్ప, డాక్టర్ బొమ్మయ్య, నారప్ప, కావేటి రమేష్, జూల అనిల్, రామకృష్ణ, కొడతల ప్రసాద్, బేల్దారి హనుమంతరాయుడు, నాగేంద్ర, క్రాంతి, కిరణ్, జూల వెంకటేశులు, వడ్డే కుమార్, వడ్డే ప్రసాద్, లోకేష్, బోయ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని ఎంఎం హళ్లిలో టీడీపీకి ఎదురు దెబ్బ తగిలింది. టీడీపీకి చెందిన 15 కుటుంబాలు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. మంగళవారం కూడేరులో పి.నారాయణపురం మాజీ సర్పంచ్ సావిత్రి ఆధ్వర్యంలో ఎంపీపీ నారాయణ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరారు. కోడపల్లి ఆంజనేయులు, పెన్నోబులేసు, సాకే రమేష్, లింగమ్మ, వెంకటేష్, మహాలక్ష్మీ, తిరుపతమ్మ, సాకే లక్ష్మీదేవి, సాకే మహాలక్ష్మి, శ్రీనివాసులు, గుజ్జల శివన్న, ఎర్రమ్మ, రామస్వామి,శివశంకర్‌లు చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, నాయకులు కిష్టప్ప, ఎర్రిస్వామి , రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కూడేరు: కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీపీ నారాయణ రెడ్డి

విశ్వసనీయతకు ప్రతీక వైఎస్సార్‌సీపీ

ఉరవకొండ: విశ్వసనీయతకు ప్రతీకగా వైఎస్సార్ సీపీ నిలుస్తుందని పార్టీ యువజన విభాగం రాయలసీమ జిల్లాల చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, వక్ఫ్‌బోర్డు జిల్లా డైరెక్టర్ మీరంబాషా, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, రూరల్ కన్వీనర్ సుంకన్న, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్‌కుమార్, బసవరాజు, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, మాజీ జెడ్పీటీసీ తిప్పయ్య, చేనేత విభాగం నాయకులు గట్టు ఎర్రిస్వామి, చెంగల మహేష్, యువనాయకులు సింగాడి ధనరాజ్, వశికేరిమల్లి, వడ్లసలీం, జేసీఎస్ కన్వీనర్ ఆసీఫ్ పాల్గొన్నారు.

ఉరవకొండ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ఉరవకొండ: పట్టణ అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ కట్టుబడి ఉందని పార్టీ యువజన విభాగం రాయలసీమ జిల్లాల చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని 10, 11, వార్డులతో పాటు శివరామిరెడ్డి కాలనీలో ఎఫ్ఎఫ్‌సీ, మండల నిధులతో చేపట్టిన సీసీరోడ్లు, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు, వైఎస్సాఆర్ సీపీ నాయకులతో కలిసి యువనేత ప్రణయ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు. సర్పంచ్ లలితమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, వార్డు సభ్యురాలు బాను, గుత్తి తాజుద్దీన్, ఎంపీటీసీ వన్నూర్‌సాబ్, ఇంతియాజ్, అన్వర్, ఆసీఫ్, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మూలగిరపల్లి ఓబన్న, బసవరాజు, కొత్తపల్లి హరి, బాలాజీ పాల్గొన్నారు.



ఉరవకొండలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఎంపీ చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం

కళ్యాణదుర్గం: ఎంపీ తలారి రంగయ్య చొరవతో నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారమైంది. కంబదూరు, శెట్టూరు, కుందుర్పి, బ్రహ్మసముద్రంతో పాటు కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని పలు గ్రామాల్లో ఎంపీ నిధులతో సుమారు 56 బోరు బావులు తవ్వారు. బోరుబావుల్లో నీరు సమృద్ధిగా పడింది. వేసవి ప్రారంభంలోనే తాగునీటి సమస్య రాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఎంపీ నిధుల నుంచి రూ.65.50 లక్షల నిధులు వెచ్చించారు.



బోరు తవ్వకాన్ని పరిశీలిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

సంక్షిప్త సమాచారం

దరఖాస్తుల ఆహ్వానం

విడపనకల్లు: మండలంలోని మాళాపురం కేజీబీవీలో ఆరోతరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తులసి ప్రియ మంగళవారం తెలిపారు. ఈనెల 12 నుంచి ఏప్రిల్ 11 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. బొమ్మనహాళ్: స్థానిక కేజీబీవీలో 6వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కమలమ్మ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ లైన్ సమస్య పరిష్కారం

బ్రహ్మసముద్రం : మండంలోని పడమటి కోడిపల్లిలో విద్యుత్ సమస్యను ఎంపీ రంగయ్య చొరవతో పరిష్కరించారు.

మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

కళ్యాణదుర్గం రూరల్: ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని అన్నారు. మంగళవారం ఆర్‌టీసీ సిబ్బందితో మాట్లాడారు. గ్యారేజ్‌ను శుభ్రంగా ఉంచాలని, బస్సులు సమయానికి నడపాలని తెలిపారు. డిపో మేనేజర్ రామచంద్ర, డ్రైవర్లు, కండెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రికల్చర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోండి

వజ్రకరూరు: రైతులకు అందాల్సిన సేవలపై నిర్లక్ష్యం వహిస్తున్న గడేహోతూరు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలని సర్పంచు సురేంద్ర, గ్రామ సచివాలయ కన్వీనర్ పార్వతి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వారు ఏఓ మధుకర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఏఓ స్పందించి వెంటనే వీఏఏను కార్యాలయానికి పిలిపించి, రైతులకు అందుబాటులో ఉండి, సేవలు అందించాలలని, ప్రజాప్రతినిధులను కూడా కలుపుకొని పో వాలని సూచించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

బ్రహ్మసముద్రం : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జెడ్పీటీసీ ప్రభావతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆర్డీటీ ఆర్‌డీ సుబ్బారావు, ఏటీఎల్ శివరామకృష్ణ, కేశవరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపీడీఓ విజయమ్మ, వైకేపీ ఏరియా కోఆర్డినేటర్ గంగాధర మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం సురేఖ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంతాబాయి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో భవిష్యత్ కార్యాచరణ

కళ్యాణదుర్గం: త్వరలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని అనుచరులకు ఉన్నం కుటుంబ సభ్యులు తెలియజేశారు.మంగళవారం స్థానిక ఉన్నం క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, ఆయన కుమారుడు మారుతీ చౌదరి అనుచరులతో సమావేశమయ్యారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో తీసుకునే నిర్ణయంపై త్వరలో వెల్లడిస్తామని అనుచరులకు చెప్పినట్లు సమాచారం.

కర్ణాటక మద్యం పట్టివేత

కళ్యాణదుర్గం రూరల్: ఉప్పొంక గ్రామానికి చెందిన తిప్పేస్వామి కర్ణాటక మద్యం తరలిస్తూ సెబ్ పోలీసులకు పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి 760 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బ్రహ్మసముద్రం మండలం బాలవెంకటాపురం నివాసి వీరారెడ్డి, శెట్టూరు మండలానికి చెందిన లక్ష్మన్న కర్ణాటక మద్యం తరలిస్తూ బాలవెంకటాపురం వద్ద పట్టుబడ్డారు. వీరి నుంచి 576 టెట్రా ప్యాకెటను స్వాధీనం చేసుకున్నారు. సెబ్ సీఐ వెంకట్, అనంతపురం స్పెషల్ పార్టీ సీఐ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నేడు ఆరోగ్యకేంద్రం ప్రారంభం

వజ్రకరూరు: కొనకొండ్లలో బుధవారం ఉదయం 9 గంటలకు నూతనంగా నిర్మించిన ఆరోగ్యకేంద్రం ప్రారంభించనున్నారు. ఎమ్మెల్సీ వై.శివరామి రెడ్డి హాజరుకానున్నారు.

నేడు శెట్టూరులో ఎంపీ పర్యటన

శెట్టూరు: మండల కేంద్రంలో ఎంపీ తలారి రంగ య్య బుధవారం పర్యటించనున్నట్లు ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ మంజునాథ తెలిపారు.

ఎన్నికల సమయంలో జాగ్రత్తగా ఉండాలి

కళ్యాణదుర్గం: త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో సెక్టార్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సెక్టార్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్లు సూచించారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గ స్థాయి సెక్టార్ అధికారులకు అవగాహన కార్యక్రమం జరిగింది. మాస్టర్ ట్రైనర్లు రవిశంకర్, సుధాకర్, డాక్టర్ మహేంద్రరావు, ఎర్రిస్వామి, శివ, నరేష్, నాగన్న, నగేష్, ఏఎస్ఓ ఆదినారాయణరెడ్డి పలు విషయాలపై వివరించారు.

ఉరవకొండ: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంల్లో పోలింగ్ సమయంలో ఏర్పడే సాంకేతిక సమస్యలపై రూట్ ఆఫీసర్లు, సెక్టోరియల్ ఆఫీసర్లకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఎంపీడీఓ అమృతరాజ్ ఈశిక్షణను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు.

సైనికుల్లా పనిచేద్దాం

బ్రహ్మసముద్రం : వైఎస్ జగన్‌ను మరోమారు సీఎం చేసుకునేందుకు సైనికుల్లా పనిచేద్దామని ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేము సిద్ధం - మా భూత్ సిద్ధం అనే కార్యక్రమంలో భాగంగా బ్రహ్మసముద్రం , పాలవెంకటాపురం, కోండాపురం, పిల్లలపల్లి, ముప్పలకుంట పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బసవరాజు, నాయకులు పాలబండ్ల చంద్రశేకర్ రెడ్డి, గంగాధరప్ప, పోలేపల్లి లోకేష్ , రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.